ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
వేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 190 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | మంగళవారం15- 10 - 2024 | వెల - 2
Digital Edition

# అయ్యో..అడవి బిడ్డలు



- చినిగిపోయిన పాత దుప్పట్లు, చీరలతో మరుగుదొడ్లు
- గిరిజనుల ఆత్మగౌరవానికి ఇచ్చే మర్యాద ఇదేనా?
- ప్రచారర్భాటాలకే పరిమితమైన సంక్షేమ పథకాలు
- గిరిజనుల గోస తీర్చేవారెవ్వరు ?
- మౌలిక సదుపాయాల కల్పనలోను అధికారుల నిర్లక్ష్యమే?
- అక్కరకు రాని ఐటీడీఏ

గూడేల అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారులను కేటాయించిన.. అంతే..

బండి ఆత్మకూరు,అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)

వివరాలు 2లో

## బాధ్యతలు స్వీకరించాక తొలిసారి... ప్రధాని మోదీని కలిసిన ఢిల్లీ సీఎం అతిశీ



ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడి

ప్రధాని మోదీని కలిశానంటూ ఎక్స్ వేదికగా వెల్లడించిన అతిశీ

సీఎం నివాసం కేటాయింపుపై ఎల్జీతో మాటల యుద్ధం నేపథ్యంలో ప్రాధాన్యత

ఢిల్లీఅక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ప్రధానిని కలిశారు. ప్రధానిని కలిసిన అనంతరం ఆమె మాట్లాడుతూ... ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ప్రభుత్వానికి మాటల యుద్ధం నడుస్తున్న సమయంలో ముఖ్యమంత్రి... ప్రధానితో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈరోజు ప్రధాని నరేంద్రమోదీని కలిశానని ఎక్స్ వేదికగా సీఎం అతిశీ పేర్కొన్నారు. మన దేశ రాజధానిలో సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య సహకారం ఉంటుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

## మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పది అయితే బెదిరింపులు ఎందుకు?: జగన్



- ఏపీలో నూతన మద్యం విధానం
- నేడు లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు

భారీ ట్వీట్ చేసిన జగన్

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఏపీ అడ్డాగా మారిపోయిందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ఇవాళ ఏపీలో మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ నిర్వహించిన నేపథ్యంలో, జగన్ భారీ ట్వీట్ చేశారు. లిక్కర్ మాఫియాకు చంద్రబాబే సూత్రధారి, పాత్రధారి అని ఆరోపించారు.

ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, ప్రైవేటు వారికి, మీ వారికి అప్పగించాలన్న నిర్ణయం అవినీతి కోసం మీరు వేసిన స్కెచ్ కాదా? అని ప్రశ్నించారు. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లో ఎందుకు బెదిరింపులకు దిగారు? అంటూ జగన్ నిలదీశారు.“నీకింత, నాకింత అని కమీషన్లలో వాటాలు వేసుకున్నది నిజం కాదా? ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకోండి అంటూ సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా! ఇన్ని అరాచకాలకు పాల్పడిన మీరు... నిర్ణయించిన ధరకే మద్యం విక్రయాలు సాగించడం నిజమేనా? ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. అందుకోసం నాణ్యతను తగ్గించి, మరోవైపు అమ్మకాలు పెంచి, తద్వారా డిస్టిలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు.

ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై ప్రభుత్వ నియంత్రణ ఉంఉటంది. మద్యం నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తయినా పనిచేసినట్టు ఉంటుంది. పక్కా లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు తప్ప, రాష్ట్రానికి తండ్రిస్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడంలేదు?

గతంలో లాభాపేక్ష లేనందున బెల్టు షాపులు, పర్మిట్ రూమ్స్ రద్దయ్యాయి. కానీ ఇప్పుడా పద్ధతి ఎత్తివేసి దుకాణాల సంఖ్యను పెంచేసి, మొత్తం మీవాళ్లకు అప్పగించేశారు. వీళ్లు ఏర్పాటు చేసే పర్మిట్ రూములు, బెల్టు షాపులకు లెక్కే లేదు.

## తెలంగాణలోనే కొనసాగుతామన్న ఐఏయస్ లు



తెలంగాణ అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణలోనే కొనసాగుతామని క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలితో సహా నలుగురు ఐఏఎస్‌లు

తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం.

ఈ మేరకు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణి ప్రసాద్, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు.

డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేసి, తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ అధికారులు కోరారు.

అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది...

## మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు



- ఏపీలో పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు
- మంత్రులు, జిల్లా కలెక్టర్లతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కాలువలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన

నంద్యాల అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)

ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం వరకు వర్షాలు కురుస్తామని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో వర్షాలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కాలువలు, చెరువులు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువు కట్టలు, కాలువల కట్టలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. కాలువలు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని తెలిపారు.

-మిగతా3లో

## కెనడా నుంచి భారత్ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించిన కేంద్రం




- కెనడాలోని దౌత్యవేత్తలకు రక్షణ లేదన్న భారత ప్రభుత్వం
- భద్రత కల్పించే విషయంలో ట్రూడో ప్రభుత్వంపై నమ్మకం లేదన్న భారత్
- హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలు, ను వెనక్కి పిలిపించిన కేంద్రం

2లో

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు ప్రధాన నిందితుడు చైతన్యకు 14 రోజుల రిమాండ్

- గతంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి
- ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న పలువురు వైసీపీ నేతలు
- నేడు కోర్టులో లొంగిపోయిన వైసీపీ విద్యార్థి విభాగం నేత చైతన్యకు ఈ నెల 28 వరకు రిమాండ్ విధించిన మంగళగిరి కోర్టు

4లో




- మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్లో రెండ్రోజుల పాటు డ్రోన్ సమ్మిట్
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి సదస్సు
- భాగస్వామిగా డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

2లో



## ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

### నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి ఫరూక్

నంద్యాల ప్రతినిధి అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)

ఆర్టీసి బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ఆర్ టీ సి బస్సుల్లో ప్రయాణం చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఆర్టీసీ అధికారులు ప్రారంభించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ నంద్యాలకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జనాభా పెరగడం అదేవిధంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నూతన బస్సులను కేటాయించడం అందులో భాగంగా ఈరోజు 3 బస్సులను ఒక బస్సు ను శ్రీశైలం కు , రెండు బస్సులను హైదరాబాదుకు కేటాయిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని కోరారు . అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తున్నారని, ఇచ్చిన హామీని టీడీపీ ప్రభుత్వం అమలు చేయబోతోందన్నారు,

2లో




# మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వర్షాలపై ప్రజల మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపుతూ అలర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని... ప్రజల నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించాలని అన్నారు. మరోవైపు... ఉమ్మడి అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఆ జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ

**తెలంగాణ రాజన్న జిల్లా: అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈరో జు వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. కుటుంబంతో కలిసి వచ్చి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మనవడి పుట్టు వెంట్రుకల మొక్కలు స్వామివారికి చెల్లించుకు న్నామని తెలిపారు.

మంత్రి అయిన తర్వాత ఇంతకుముందు కూడా స్వామివారి దర్శనం కోసం వచ్చామన్నారు. వేము లవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఇక్కడ ఈవోను కూడా మార్చామని గుర్తు చేశారు..

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. వచ్చే మాసంలో అభివృద్ధిపై సీఎం మీటింగ్ కూడా నిర్వహిస్తారని పేర్కొన్నారు.

యాదాద్రి తరహాలో వేములవాడ కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వేములవాడ రాజన్నకు కానుకల రూపంలో వచ్చిన 65 కేజీల బంగారం, 5000 కిలోల వెండి ఉందన్నారు..

దేవుడికి కానుకల రూపంగా వచ్చిన వెండి, బంగారాన్ని దేవుడి కార్య నిమిత్తం వాడుదామన్నారు.

# ఆర్టీసీ ప్రయాణం సురక్షితం



ప్రజలు కోరిక మేరకే నూతన బస్సులను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించడం జరిగిందని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుండే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో డిపిడిఓ రజియా సుల్తాన, డాక్టర్ బాబాన్ , కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాభి మరియు ఆర్టీసీ అధికారులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పది అయితే బెదిరింపులు ఎందుకు?: జగన్

లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పే మీరు, ఇప్పుడు మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేసే 15 వేల మందిని రోడ్డున పడేశారు.

చంద్రబాబు గారూ... మీ అక్రమార్జన కోసం, మీ వాళ్లకు అవినీతి డబ్బును సంపాదించడం కోసం మీరు తీసుకువస్తున్న మద్యం విధానం ప్రమాదకరం. అవినీతి ధ్యేయంగా అమలు చేస్తున్న ఈ లిక్కర్ పాలసీతో రాష్ట్రం మరింత వెనక్కి వెళు తుంది. మీ చర్యలను సరిదిద్దుకోకపోతే ప్రజల తరపున ఉద్యమిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

## నిప్పుల వాగు వెంట జంతువుల, మనుషుల శవాలు కొట్టుకొని వచ్చి, ఆగె ప్రదేశాన్ని పూర్చిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

.



**ప్రజా రిపబ్లిక్ ప్రతినిధి పాములపాడు:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో, చాలా సంవత్సరాలుగా నిప్పుల వెంట జంతువుల,మనుషుల శవాలు ఒడ్డున ఉన్న డొంకు ప్రదేశానికి వచ్చి ఆగడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న ఇండ్లవాళ్ళకు చాలా దుర్వాసన వచ్చి ఇబ్బందులు పడుతున్నారని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు గ్రామ నాయకులు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి టీ.తిప్పన్న లకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది. ఈరోజు గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి టీ.తిప్పన్న లు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో ఆ కలుషిత ప్రాంతంలో బిలుకు తోలి శవాలు రాకుండా నిరోధించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ లకు గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఆ ప్రదేశంలో నివసిస్తున్న బాలకృష్ణ ఆచారి, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వై.దానమయ్య, గంట.రమేష్ మోహన్ గౌడ్, బాలస్వామి, ఆదిరెడ్డి, గంట.మధు సుధాకర్, బ్రహ్మయ్య ఆచారి నాగేంద్ర, జనసేన శేషు, నెమలి రమణారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













# అయ్యో.. అడవి బిడ్డలు

అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనుల జీవితం విభిన్నం. ఆధునిక జీవన విధానానికి వారు భిన్నంగా ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నా.. గిరిజనులకు సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వారి జీవనస్థితిగతుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.కొందరి అధికారుల నిర్లక్ష్యం,పాలకుల అసమర్థత వల్ల గిరిజనులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.నేటి ఆధునిక కాలంలో కూడా వారు ఆత్మగౌరవం కాపాడుకునేందుకు చినిగిపోయిన పాత దుప్పట్లు, చీరెలతో మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకొని వాటిలో వారి వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవాల్సిన దౌర్భాగ్య స్థితి ఉందంటే వారిపట్ల అధికార యంత్రాంగానికి యెంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు.కానీ అడవి బిడ్డల అభివృద్ధి కోసం అది చేస్తున్నాం?.. ఇది చేస్తున్నామని ఊదరగొడుతూ ప్రచార ఆర్భాటం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారాలు ఆర్భాటాలకే పరిమితమవుతున్నాయే తప్ప అవి క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో అడవి బిడ్డలను అన్ని విధాల ఆదుకోవాల్సిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) అక్కరకు రాని చుట్టముగా తయారైంది.ప్రస్తుతం అడవి బిడ్డలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసిన ప్రతీ ఒక్కరు అయ్యో.. అడవి బిడ్డలు వారి ఆత్మగౌరవానికి మన పాలకులు ఇచ్చే మర్యాద ఇదేనా ప్రశ్నిస్తున్నారు.వారి జీవన స్థితిగతులను నేరుగా చూసిన అప్పటి నంద్యాల జిల్లా కలెక్టర్ గూడేల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఒక్కో గూడేనికి ఒక్కో మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారులుగా నియమించారు.అయినప్పటికీ ప్రత్యేక అధికారుల అంతులేని నిర్లక్ష్యం,మొక్కుబడి పర్యటనలతో మమ అనిపించారే తప్ప గిరిజనులు అడిగిన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించిన పాపాన పోలేదనీ పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గిరిజనుల జీవన విధానం పై రిపబ్లిక్ దినపత్రిక ప్రత్యేక కథనం.వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు మండలం,నల్లమల అటవీ ప్రాంతంలోని నారపురెడ్డి కుంట గిరిజన గూడెంలో అడవి బిడ్డలు కనీస వసతి సదుపాయాలు లేక అగచాట్లు పడుతున్నారు.అక్కడ నివసిస్తున్న అడవి బిడ్డలకు కనీసం మరుగుదొడ్డి సౌకర్యం లేక పోవడం వల్ల వారి వద్దనున్న తడికెలు,చీరెలు, పాత దుప్పట్లతో తాత్కాలిక స్నానపు గదులను ఏర్పాటు చేసుకొని అందులోనే వారి వ్యక్తిగత అవసరాలు తీర్చుకుంటున్నారు.అలాగే గూడెంలో రోడ్లు, కొళాయి కనెక్షన్ లేక అవస్థలు పడుతున్నారు.దీంతో పాటు కొత్తగా గూడెంలో చేరిన గిరిజనులకు రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ పథకం,ఇంటి వసతి కల్పించడంలో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. దీంతో పాటు గూడెంలో ఆవసాల మధ్య పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి వారు నడిచేందుకు కూడ ఇబ్బంది కరంగా మారింది.ఇదిలా ఉండగా గిరిజనులకు గతంలో ప్రభుత్వం భూములు మంజూరు చేసింది.భూములు సాగులోకి తెచ్చేందుకు అక్కడే చిన్నగా చెరువు ఏర్పాటు చేశారు.అయితే ఆ చెరువులోకి నీరు వచ్చి చేరేందుకు అవకాశం లేకపోవడంతో గిరిజనులు భూములను పండించుకోలేని పరిస్థితి ఏర్పడింది.ఈ క్రమంలో గూడేనికి వచ్చిన ప్రతీ అధికారిని,ప్రతీ ఒక్క ప్రజా ప్రతినిధులను తెలుగు గంగ కాల్వ నుంచి లిఫ్ట్ ద్వార చెరువులోకి నీరు తరలించేందుకు ఏర్పాటు చేయాలని గిరిజనులు ఎన్ని సార్లు విన్నవించినా చెవుటోడు ముందు శంఖం ఊదినట్లు ఉంది తప్ప.. ఎవరు గిరిజనుల సమస్య పరిష్కారం చూపలేకపోయారని అడవి బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితే ఓంకారం సమీపంలోని నాయిని చెరువు గూడెంలో నెలకొన్నాయి.అక్కడకు వచ్చిన ప్రతీ అధికారి,ప్రజా ప్రతినిధులను సమస్యలను పరిష్కరించాలని విన్నవించిన ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేక పోయారు. గూడెంలోని చిన్నపిల్లలు తెలుగంగ కాల్వ కట్ట వెంట తిరుగుతున్నారని గూడెం వరకు కట్టకు కంచె ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇవే కాక రోడ్లు,డ్రెయిన్లు లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు.అలాగే నెమళ్ళ కుంట గూడెంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని గిరిజనులు చెబుతున్నారు.అయితే ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నంద్యాల జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి గిరిజనుల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

## మరుగు దొడ్లు లేవు సారూ.. అంకమ్మ



గూడెంలో నివసిస్తున్న తమకు మరుగు దొడ్లులేక మహిళలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. తాము ఇంట్లో ఉన్న పాత దుప్పట్లు,చీరెలతో తడికెలతో మరుగు దొడ్డి ఏర్పాటు చేసుకొని అందులోనే మా వ్యక్తి గత అవసరాలు తీర్చుకోవాలసిన దౌర్భాగ్య స్థితిలో ఉన్నామన్నారు.సారోళ్ళు వస్తారు.. పోతారు అంతే కానీ వాళ్ల చేసేది యేమిలేదు. గూడెంలో ఈ విధంగా సమస్యలు మేము ఎలా ఉంటాం సారూ..ఇప్పుడైనా మా సమస్యలు పరిష్కరించి మమ్మల్ని ఆదుకోండి సారూ.

## గూడెంలో కుళాయి,రోడ్లు రేషన్ కార్డులు కూడ లేవు - మంతయ్య



నారపు రెడ్డి కుంట గూడెంలో కుళాయి కనెక్షన్లు, అంతర్గత రోడ్లు లేవు.వీధులన్నీ పిచ్చి మొక్కలు పెరిగి పూర్తి ఇబ్బందిగా ఉంది. కొత్తగా గూడెంలో చేరిన చాలా మంది ఉండటానికి ఇల్లు లేక ఇబ్బంది పడాల్సి వస్తుంది. కనీసం రేషన్ కార్డు లు,ఆరోగ్య శ్రీ లేక అవస్థలు పడుతున్నారు. మాకు ఇచ్చిన భూములు పంటలు సాగు చేద్దామనుకుంటే సాగు నీరు సాగు చేసుకో లేపోతున్నాం. వచ్చిన సారోళ్ళ అందరినీ తెలు గు గంగ కాల్వ నుంచి లిఫ్ట్ ద్వార చెరువులోకి నీళ్ల లిఫ్ట్ చేయాలని ఎన్ని సార్లు అడిగినా ఎవరు ఆ సమస్య తీర్చడం లేదు.ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు గిరిజన గూడెల సమస్యల పై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కెనడా నుంచి భారత్ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించిన కేంద్రం



కెనడాలోని భారత హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలను, అధికారులను వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటించింది. కెనడాలోని తమ దౌత్యవేత్తలకు రక్షణ లేదని, అందుకే వెనక్కి పిలిపించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. తమ దౌత్యవేత్తలకు భద్రత కల్పించే విషయంలో ప్రస్తుత కెనడా ట్రూడో సర్కార్‌పై తమకు నమ్మకం లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో హైకమిషనర్ సహా దౌత్యవేత్తలు వెనక్కి వస్తున్నారు.

ఖలిస్థాని ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో ఇటీవల భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా కెనడా పేర్కొంది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. భారత హైకమిషనర్‌ను అనుమానితుడిగా పేర్కొనడంతో భారత్ కూడా తీవ్రంగా స్పందించింది.

భారత్‌లోని కెనడా దౌత్యవేత్తకు విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా భారత హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని కెనడా దౌత్యాధికారికి భారత్ తేల్చి చెప్పింది. భారత వ్యతిరేక కార్యకలాపాలకు ట్రూడో ప్రభుత్వం ఇస్తున్న మద్దతుకు ప్రతిస్పందనగా తగిన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని తెలిపింది.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 14వ తేదీన ఆదిలాబాద్, కొము రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీం నగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యా పేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపు లతో కూడిన వర్షం కురిసే అవకాశ ముందని తెలిపింది. 15వ తేదీన... నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. 16వ తేదీన... ఆదిలాబాద్, నిర్మల్, నిజామా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

17వ తేదీన... ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వెల్లడించింది.

గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వెల్లడించింది.

# ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్

**అమరావతిఅక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో ఈ జాతీయ స్థాయి సదస్సును రెండ్రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ దిశగా ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ జాతీయ సెమినార్ నిర్వహణను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ నిర్వహిస్తుండగా.... భాగస్వామిగా డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవహరించనుంది. వ్యవసాయం, వైద్య, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, శాంతిభద్రతలు, వస్తు ఉత్పత్తి అంశాల్లో డ్రోన్ల వినియోగం, అందుకు తగిన విధాన రూపకల్పనపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు. వాణిజ్యపరంగానూ డ్రోన్ల వినియోగాన్ని పెంచడం, డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన రోడ్ మ్యాప్ రూపకల్పనపై ఈ సదస్సులో దృష్టి సారించనున్నారు.

## రాబోయే కార్తీకమాసం దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన

### ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్




**నంద్యాల క్రైం, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** రాబోయే కార్తీక మాసం దృష్ట్యా సోమవారము జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శ్రీశైలం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్స్ కు, జీప్ డ్రైవర్స్ కు, వెహికల్స్ ఓనర్స్ కు స్థానిక కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, యస్.బి.ఎం.యస్ ఈవో పెద్దిరాజు, శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మాట్లాడుతూ రహదారి భద్రత జీవితానికి రక్ష అని ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రభుత్వాలు ఎన్నో రకాల భద్రత చర్యలను చేపడుతూ అమలు చేసినప్పటికీ చాలామంది నిర్లక్ష్యంగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణం అవుతున్నారు. మీ ప్రయాణంలో మీరు చేసే చిన్న నిర్లక్ష్యం వలన మీ కుటుంబం నష్టపోయే అవకాశం ఉంది. మీలో కొందరు నిర్లక్ష్యం వల్ల ,నిబంధనలు పట్టించుకోకుండా కనీస బాధ్యత వహించకుండా వాహనాల నడుపుతూ మీరు ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలోనికి నెట్టి వేసే ప్రమాదం ఉంది. కావున ప్రతి ఒక్కరి బాధ్యతలు గుర్తుచేస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సురక్షితంగా మీరు ప్రయాణికులను గమ్యం చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మరికొందరు సెల్ఫోన్



మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు మించి ప్రయాణికులను వస్తువులను ఎక్కించుకోవడం (ఓవర్ లోడ్), హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం సిటీ బెల్టు లేకుండా వాహనాలు నడపడంవల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున మీరందరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆటో డ్రైవర్స్, జీపు డ్రైవర్సు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా వేషాల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం







**ప్రథమ బహుమతి: బైటి పేట కాళీ జట్టు .**

**ద్వితీయ బహుమతి: గుడిపాటి గడ్డ జట్టు**

**తృతీయ బహుమతి: దుర్గా జట్టు,**

**నంద్యాల అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్):** దసరా పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నిర్వహించిన సాంప్రదాయ దసరా వేషాల పోటీల విజేతలకు సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బహుమతులు అందజేశారు. కళారాధన సాంస్కృతిక సంస్థ,నంద్యాల కమ్యూనికేషన్స్ సహకారంతో, మధుర స్వీట్స్,నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డి , అచ్చు ల నిర్వహణలో దసరా వేషాల పోటీలు,శాస్త్రీయ,ఆధునిక నృత్య పోటీలు నిర్వహించారు. సోమవారం వివేకానంద ఆడిటోరియంలో కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సౌజన్యంతో 40 వేల రూపాయల నగదు,జ్ఞాపిక బైటి పేట కాళీ టీం ప్రథమ బహుమతి అందుకోగా, ద్వితీయ బహుమతి గా ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మిద్దె శివరాం సౌజన్యంతో 30 వేల రూపాయల నగదు, జ్ఞాపిక అయ్యప్ప స్వామి గుడిపాటి గడ్డ జట్టు కు అందజేశారు. అన్సర్ జ్యువెలర్స్ సౌజన్యంతో తృతీయ బహుమతి హరిజన పేట దుర్గా టీమ్ 20వేల నగదు, జ్ఞాపిక అందుకున్నారు.

శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి,తాతిరెడ్డి తులసి రెడ్డి, భవనాసి జువెలర్స్ భవనాసి వాసు,నాగ మహేష్, పిఎవి గ్రూప్ అధినేత పబ్బతి వేణు, రిటైర్డ్ టీచర్ వసుమతి ల సౌజన్యంతో ప్రదర్శన ఇచ్చిన ఉప్పరిపేట,వైయస్ నగర్,రజక సంఘం సంజీవనగర్, బైటిపేట ప్రసాద్ జట్లకు పదివేల రూపాయల నగదు, జ్ఞాపిక అందజేశారు. ప్రదర్శించిన జట్లకు, విజేతలకు,అతిథులకు జ్ఞాపికలను పీఎంజే జ్యువెలర్స్ సహకారంతో అందించి సత్కరించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ రవి కృష్ణ, శివరామిరెడ్డి, రామసుబ్బయ్య వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, తాతిరెడ్డి తులసి రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల సాంస్కృతిక వైభవంలో భాగమైన దసరా వేషాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పోటీల నిర్వహణకు సహకారం అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ద్వారా నంద్యాల ప్రాంత చారిత్రాత్మక దసరా వేషాల ప్రదర్శనలు అంతరించిపోకుండా కాపాడుకోవడానికి కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడా మురళీధర్, విశ్రాంత ఉపాధ్యాయిని వసుమతి,భవనాసి నాగ మహేష్,పి.ఎం.జె. జ్యువెలర్స్ ప్రతినిధి షేక్షావలి,నిర్వాహకులు లింగారెడ్డి, రాజా చిన్న హుస్సేన్ ,అచ్చు, న్యాయ నిర్ణేతలు శివరామిరెడ్డి, రామసుబ్బయ్య,ప్రదర్శనలు చేసిన జట్ల సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..

### ఏవో పవన్ కుమార్.

**వెలుగోడు అక్టోబర్ 14 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండల వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రధాన పంటలైన వరి మినుము మొక్కజొన్న కూరగాయల మరి ఇతర పంటల్లో రైతులు సస్యరక్షణ పోషకాల యాజమాన్యంతో పాటు మెలకువలు పాటిస్తే నష్టాన్ని నివారించుకోవచ్చని ఏవో పవన్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని గుంతకందాల వెలుగోడు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పంట పొలాల ను ఆయన పరిశీలించారు. పంటకోత అనంతరం మొక్కజొన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, తుఫాను ప్రభావం తగ్గేంతవరకు రైతులెవరు పంటలు కోయరాదని, వర్షాలు తగ్గిన వెంటనే సాధ్యమైనంత త్వరగా అధికంగా ఉన్న మురుగునీటిని బయటకు తీసివేసి మొక్కలు త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 40 కిలోల యూరియా వేసుకోవాలి, ఎకరాకు 0.2 శాతం జీన్స్ సరిపెట్టు ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.వర్షాలు అనంతరం నేలకునే వాతావరణ పరిస్థితులు కారణంగా వారిలో కాండం తొలుచు పురుగు గొట్టపు పురుగులు ఉధృతి పెరిగి పంటకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు పంటను పరిశీలిస్తూ అవసరమాగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అప్సర్ అలీ పలువురు రైతులు పాల్గొన్నారు

## ఆరోగ్య కార్యదర్శుల ఆందోళన



**నంద్యాల, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్ :** గ్రామ వార్డు ఆరోగ్య కార్యదర్శి ల సమస్యలు పరిష్కారం చేయాలని డిఎంహెచ్ఓ ఆఫీస్ ముందు ఆందోళన. గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీల సమస్యలను పరిష్కారం చేయాలని ఏపీ యునైటెడ్ విలేజ్, వార్డ్ సచివాలయ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త ధర్నాలో భాగంగా నంద్యాల జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ ముందు సచివాల ఆరోగ్య కార్యదర్శులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సచివాలయ కార్యదర్శిలకు డిడిఆర్ఓ పవర్స్ అన్ని వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని సచివాలయ ఏఎన్ఎం లకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని సచివాలయం ని ఎంపీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ మెగా గుర్తించాలని తదితర డిమాండ్లను పరిష్కారం చేయాలని ఆందోళన నిర్వహించారు అనంతరం డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వినతిపత్రం తీసుకున్న డిఎంహెచ్వో మీ డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవి, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పై అధికారులకు కూడా మీ సమస్యపై అవగాహన ఉంది ఆందోళన చెందాల్సిన పనిలేదు, వాటిని కచ్చితంగా ఎక్కువ శాతం సమస్యలన్నిటినీ పరిష్కారం అయ్యేలా రాష్ట్ర ఉన్నత అధికారులకు మేము నివేదికను పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు పద్మావతి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగ వ్యవస్థలో పనిచేస్తున్న ఆరోగ్యశాఖ కార్యదర్శిలను ద్వంద పనుల అప్పజెప్పడం ద్వారా తీవ్ర పనివత్తిడికి గురి అవుతున్నామని తద్వారా వైద్య ఆరోగ్యశాఖ పనులు వెనకబడి పోతున్నాయని కావున వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శులకు వైద్య ఆరోగ్యశాఖ పనులు తప్ప ఇతర శాఖల పనులు కేటాయింపు వద్దని వైద్య ఆరోగ్యశాఖలో విలీనం చేయాలని గ్రేడ్ టు ఏఎన్ఎమ్స్ గా మార్పు చేయాలని ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్గా మార్పులు చేయాలని డి డి ఓ పవర్స్ వైద్య ఆరోగ్యశాఖ కేటాయించాలని చేస్తున్నటువంటి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి అని చెప్పి అందుకు ప్రభుత్వం స్పందించకపోతే వైద్య ఆరోగ్య కార్యదర్శులుగా ఉన్నటువంటి వారు అవసరమైతే సమ్మెకు దిగడానికి కూడా సిద్ధపడాలని అందుకు అనుగుణంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ వనజ సుధా లక్ష్మి దేవి భాగ్య కవిత నాసారమ్మ పుల్లమ్మ బ్లేస్సి సురేఖ సూర్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**రుద్రవరం,అక్టోబరు 14 (రిపబ్లిక్ న్యూస్)** తుఫాను ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మట్టి మిద్దెలు మరమ్మతు గురైన గృహాలు తడిసి కూలే అవకాశం ఉన్నందున ఎవరు నిద్రించరాదని, తప్పనిసరిగా మట్టి మిద్దెలలో నివాసం ఉన్నట్లయితే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలలో విద్యుత్ ప్రమాదాలు నెలకొనే అవకాశం ఉన్నందున మోటార్ల వద్ద రైతులు రైతు కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను ప్రభావంతో తిరుగుబాటు ప్రమాదాలు నెలకొనే అవకాశం ఉందని, పశువుల కాపర్లు తుఫాను ప్రభావం తగ్గేవరకు పశువులను ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని తప్పని పరిస్థితుల్లో పశువులను మేతకు పంట పొలాల వైపు తీసుకు వెళ్లిన సమయంలో వృక్షాలు చెట్ల కింద ఉండరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతు కూలీలు పరులకు వెళ్లిన సమయంలో వర్షం పడేటప్పుడు చెట్ల కింద ఉండరాదని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని దీంతో వ్యాధులు ప్రబల అవకాశం ఉంటుందని ప్రజలు స్వచ్ఛమైన మంచినీరు త్రాగాలని సూచించారు. వర్షాల కారణంగా గ్రామాలలో ఏవైనా సంఘటనలు చోటు చేసుకున్నట్లయితే రెవెన్యూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సానుభూతి నుంచి ఛీత్కారం దాకా....



**నంద్యాల ప్రతినిధి (అక్టోబర్ 14 రిపబ్లిక్ న్యూస్)** ఒకప్పుడు ఇజ్రాయెల్ అంటే ప్రపంచమంతటికీ ఎంతో ఇష్టం. అత్యద్భుతమైన నిఘా వ్యవస్థ, మాజీ ప్రధానులను సైతం జైలులో పెట్టగల న్యాయవ్యవస్థ, సరదాగా మాటలకు ఉపక్రమించే ప్రజల తీరు వంటి లక్షణాలన్నింటినీ మెచ్చుకునేవారు. గతేడాది అక్టోబర్ 7న హమాస్ దాడికి గురైనప్పుడు కూడా ఇజ్రాయెల్ పట్ల ప్రపంచ సానుభూతి ఉండింది. ఎంతైనా ఉగ్రవాద బాధితురాలు అనుకున్నారు. అయితే ఆ జ్ఞాపకాలేవీ ఇప్పుడు లేవు. బదులుగా ఇజ్రాయెల్ చేపట్టిన మానవ హననమే అందరి కళ్లల్లో మెదులుతోంది. తమను హింసలకు గురిచేసిన హిట్లర్ మాదిరిగానే తామూ పాలస్తీనీయులను హింసలు పెడుతున్నామని అంగీకరించేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా లేదు. కాకపోతే ఇదే అద్దంతో మరేదో చూపేందుకు ఇజ్రాయెల్ తాపత్రయ పడుతోంది. బ్రిటన్ మాజీ ప్రధాని హరాల్డ్ మెక్మిలన్కు రాజకీయాల్లో వారం రోజులంటే చాలా ఎక్కువ సమయం! ఇదే విధంగా హమాస్తో నడుస్తున్న యుద్ధం విషయంలో ఇజ్రాయెలీలు కూడా ఒక యుగమైందని అనుకుంటున్నారు. ఈ ఏడాది సమయంలో ఇజ్రాయెలీల ప్రపంచం మొత్తం తల్లకిందులైంది. తమ సంబంధాలన్నీ వాళ్లు కోల్పోయారు. గత ఏడాది అక్టోబర్ ఏడవ తేదీన హమాస్ చేసింది అత్యంత భయంకరమైంది, ఆటవికమైంది. అది క్షమించరాని నేరం. సుమారు 1,200 మంది ఇజ్రాయెలీల ప్రాణాలను పొట్టనబెట్టుకున్న హమాస్ ఆ రోజు ఇంకో 250 మందిని బందీలుగా చేసుకుంది. ఇజ్రాయెల్ మొత్తం ఈ ఘటనతో వణికిపోయింది. ఇజ్రాయెల్ పట్ల ఆ రోజు కొంతైనా సానుభూతి వ్యక్తమైంది. ఎంతైనా ఉగ్రవాద బాధితురాలు కదా అని అనుకున్నారు. కానీ, ప్రతీకారం పేరుతో ఏడాది కాలంలో ఇజ్రాయెల్ దమనకాండను పరిశీలిస్తే, హమాస్ అకృత్యాలు కూడా పేలవమైనవిగా అనిపించక మానవు. ఆడవాళ్లు, పిల్లలతోపాటు 42 వేల మంది పాలస్తీనియులు ఇప్పటిదాకా చనిపోయారు. ఇంకో లక్ష మంది గాయ పడ్డారు. గాజాలో 23 లక్షల మంది జనాభాకు నిలువ నీడ లేకుండా పోయింది. ఎటు చూసిన విధ్వంసపు ఆనవాళ్లే. అందుకేనేమో... ఏడాది క్రితం వరకూ ఇజ్రాయెల్పై ఉన్న సానుభూతి కాస్తా ధిక్కారంగానూ, ఛీత్కారంగానూ మారిపోయింది. అందరి దృష్టిలో ఇజ్రాయెల్ ఇప్పుడు దురాక్రమణదారుగా మారిపోయింది!

హమాస్ను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కంకణం కట్టుకున్నారు. దశాబ్దాల పాలస్తీనా వివాదానికి ఫుల్స్టాప్ పెట్టడం ద్వారా తమకు మేలు జరుగుతుందని ఆశించారు. అయితే హమాస్ ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటు కోవడమే కాకుండా, సైద్ధాంతికంగా మరింత బలం పుంజుకుందని చెప్పాలి.ఇంకో ముఖ్యమైన విషయం... నెతన్యాహూ గాజాపై చేస్తున్న యుద్ధం కాస్తా పాలస్తీనా అంశాన్ని అంతర్జాతీయ వేదిక పైకి చాలా బలంగా చేర్చింది. ఐక్యరాజ్య సమితిలోనూ పాలస్తీనాకు న్యాయం జరగాలన్న నినాదాలు వినిపిస్తున్నాయి. అంతేకాదు... అగ్రరాజ్యం అమెరికా విశ్వవిద్యాలయాల్లోనూ ఇజ్రాయెల్ వ్యతిరేక ఉద్యమాలు, ప్రదర్శనలు జరగడం గమనార్హం. నెతన్యాహూ ఈ పరిణామాలను బహుశా ఊహించి ఉండరు. ఇజ్రాయెల్ %–% హమాస్ యుద్ధం నడిచిన గత 365 రోజుల్లో ఇర్లాండ్, స్పెయిన్ , నార్వేలు పాలస్తీనాను అధికారికంగా గుర్తించాయి. సౌదీ అరేబియా ఇంకో అడుగు ముందుకేసి ఇజ్రాయెల్తో దౌత్య సంబంధాల కోసం పాలస్తీనా సమస్య పరిష్కారాన్ని ఒక నిబంధనగా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, అధ్యక్ష అభ్యర్థిగా బరిలో ఉన్న ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ నోట పాలస్తీనా ఏర్పాటు మాట వస్తూనే ఉంది. పాలస్తీనా, ఇజ్రాయెల్ సమస్య పరిష్కారానికి ఇప్పుడు అందరూ సూచిస్తున్న మార్గం ఆ ప్రాంతాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టడం. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సాధ్యం కాదని అందరూ మరచిపోతున్నారు. ఎందుకంటే వెస్ట్బ్యాంక్లో సుమారు ఏడు లక్షల మంది ఇజ్రాయెలీ వలసదారులు ఉంటున్నారు. గాజాలో తను చెప్పినట్టు నడుచుకునే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు నెతన్యాహూ శతథా ప్రయత్నిస్తున్నారు. అలాంటప్పుడు పాల స్తీనా దేశం ఎక్కడ ఏర్పాటు అవుతుంది? ఏడాది క్రితం... కనీసం ఆరు నెలల క్రితం కూడా పాలస్తీనీయులు దేశం మొత్తం తమదే అన్నట్టుగా మాట్లాడేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. యూదులకు ఇది అస్సలు అంగీకారం కాదు. కారణం ఒక్కటే. తాము యుగాలుగా ఆశిస్తున్న తమదైన మాతృదేశం తమకు లేకుండా పోతుందని! ఎంత విచిత్ర పరిస్థితి? పాలస్తీనాకు న్యాయం జరగాలని మొట్టమొదటిసారి ప్రపంచం మేల్కొన్న సమయంలో అసలు ఆ న్యాయం ఏమిటన్నది కూడా తెలియని పరిస్థితి. రాజకీయ ఆలోచన లకు అతీతంగా అంతా మారిపోయింది. మరో దృక్కోణం ఒకటి ఉంది. ఇది ఇజ్రాయెలీలకు అంతగా రుచించకపోవచ్చు. ఆశ్చర్యంగానూ అనిపించవచ్చు. ఏడాది క్రితం వరకూ తమ దేశం పట్ల ఇతరులకు ఉన్న దృక్పథం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఎందుకంటే... ఆక్రమణదారుడైనప్పటికీ బాధితు డిగా తనను తాను చిత్రీకరించుకునేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోంది మరి! 2023లో ప్రజాభిప్రాయం ఒకదాన్ని సేకరించే ముందు కాలంలో ఇజ్రాయెల్ అంటే ప్రపంచమంతటికీ ఎంతో ఇష్టం. అత్యద్భుతమైన నిఘా వ్యవస్థ, మాజీ ప్రధానులను సైతం జైలులో పెట్టగల న్యాయ వ్యవస్థ, సరదాగా మాటలకు ఉపక్రమించే ప్రజల తీరు వంటి లక్షణా లన్నింటినీ మెచ్చుకునేవారు. అయితే ఆ జ్ఞాపకాలేవీ ఇప్పుడు లేవు. బదులుగా ఇజ్రాయెల్ చేపట్టిన మానవ హననం మాత్రమే అందరి కళ్లల్లో మెదలుతోంది. ఒకప్పుడు అభినందించిన ప్రజలే ఇప్పుడు ఛీత్కరించే పరిస్థితి. ఇజ్రాయెలీలకు ఈ విషయాలు తెలియవా? రెండో ప్రపంచ యుద్ధంలో జర్మన్ల చేతిలో ఊచకోతకు గురైన వాళ్లే కదా! హిట్లర్ మాదిరిగానే తామూ పాలస్తీనీయులను నానా హింసలూ పెడు తున్నామన్న విషయాన్ని అంగీకరించేందుకు కూడా ఇప్పుడు ఇజ్రాయెల్ సిద్ధంగా లేదు. కానీ వాస్తవమైతే అదే! కాకపోతే ఇదే అద్దంతో మరేదో చూపేందుకు ఇజ్రాయెల్ తాపత్రాయపడుతోంది. హమాస్ నేత ఇస్మాయెల్ హనియే, హెజ్బొల్లా నేత హసన్ నస్రల్లాల నాటకీయ హత్యలు ఇజ్రాయెలీల నిఘా వ్యవస్థ చురుకుదనానికి నిదర్శనంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు. కానీ గత ఏడాది అక్టోబరులో నిఘా విభాగం వాళ్లు సిగ్గుతో తలదించుకున్నారు. అయితే గాజాపై ఇజ్రాయెల్ చేసిన రక్తపు మరక అంత తొందరగా చెరిగిపోయేది కాదు. మరచిపోయేది, క్షమించదగ్గది కూడా కాదు. ఇజ్రాయెల్ను ఓ భిన్న దేశంగా చూపింది ఈ యుద్ధం. ఈ విషయాన్ని ఇజ్రాయెలీలు ఎంతవరకూ అంగీకరిస్తారన్నది చూడా ల్సిన విషయం

## గల్లంతైన యువకుడి మృతదేహం వెలికితీత



**మహానంది అక్టోబరు 14 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా మహానంది సమీపంలోని తెలుగంగ కాలువలో యువకుడి మృతదేహం లభమైన విషయం తెలిసిందే సోమవారం ఉదయం గాజుల పల్లె రైల్వే స్టేషన్ సమీపంలో కొట్టుకుపోతుండగా పోలీసులు బసవపురం వద్ద స్వాధీనం చేసుకున్నారు శనివారం రాత్రి గల్లంతైన కడప జిల్లా బద్వేలుకు చెందిన గౌతముగా గుర్తించారు %వాఅ% రామ్మోహన్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు ప్రధాన నిందితుడు

## చైతన్యకు 14 రోజుల రిమాండ్



**మంగళగిరి అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య ఇవాళ కోర్టులో లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కోర్టు చైతన్యకు 14 రోజుల రిమాండ్ విధించింది. మంగళగిరి కోర్టు ఈ నెల 28 వరకు రిమాండ్ విధించింది. చైతన్య లొంగిపోయిన నేపథ్యంలో, టీడీపీ ఆఫీసుపై దాడి కేసు దర్యాప్తు వేగవంతం కానుంది. ఇప్పటికే ఈ కేసులో లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాశ్ వంటి వైసీపీ నేతలను పోలీసులు ప్రశ్నిస్తున్నప్పటికీ, వారి నుంచి సరైన సమాచారం రావడంలేదని తెలుస్తోంది. ఇప్పుడు చైతన్యను ప్రశ్నించనున్న పోలీసులు, అతడి నుంచి సేకరించే సమాచారం ఆధారంగా, మిగతా నిందితుల నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు అవకాశం ఏర్పడింది.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా వుండండి.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్::** జిల్లా వ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు వున్న కారణంగా ప్రాణ, ఆస్థినష్టం లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త చర్యలపై అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, సిపిఓ, జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద చిన్న చిన్న గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలంలోని ఎద్దులేరు వాగు, నంద్యాల పట్టణంలోని మద్దిలేరు వాగు, పాలేరు వాగులు ఉప్పొంగి సంబంధిత గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో పెచ్చులూడిన భవనాల కింద పిల్లలను ఉంచకుండా సేఫ్టీ రూముల్లో ఉంచాలని సాంఘిక, గిరిజన సంక్షేమ వసతి గృహాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,000 మట్టి మిద్దెలు ఉన్నాయని ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం సంభవించకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి

**విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్. యస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ





**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ, డ్వామా పిడి, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగానే చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదిలో కనీసం వందరోజుల వేతన ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 23 నిర్వహించిన గ్రామసభలలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.





## పారదర్శకంగా 105 మద్యం దుకాణాల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డిప్పు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి, ఏఎస్పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా ముగిసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నెల 16 నుంచి నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయాలని సూచించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 105 మద్యం దుకాణాల లైసెన్సులకు గాను 2221 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల ద్వారా 40 కోట్ల 42 లక్షల లక్షల మొత్తం వసూలు అయిందన్నారు. లక్కీ డిప్ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క దుకాణదారునికి టోకెన్ నెంబర్ కేటాయించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన దుకాణదారులు వార్షిక ఫీజు మొత్తంలో 6 వంతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారందరికీ ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ద్వారా ప్రొవిజనల్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారిలో ఎవరైనా దుకాణదారుడు డిఫాల్ట్ అయితే రిజర్వ్ 1, 2 కు కేటాయించేందుకు ఎంపిక చేసామన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్

**కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08514 - 293903, 08514 - 293908.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08514 - 293903, 08514 - 293908 ను ఏర్పాటు చేసామని 24 గంటల పాటు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు స్థానికంగా నివాసం ఉండి అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## అట్టహాసంగా "అన్న క్యాంటీన్" లు ప్రారంభం.



**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తొమ్మిది లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్ ను, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో 12 లక్షల తో నిర్మించిన అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మంత్రి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100, రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల పట్టణంలో అన్నా క్యాంటీన్లను అట్టహాసంగా ప్రారంభించామన్నారు. పూటకు కేవలం రూ. 5 లకే పేదల కడుపు నింపే "అన్న క్యాంటీన్ల" ప్రారంభంతో నంద్యాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు ఎన్డీయే ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను మంత్రి, కలెక్టర్ స్వయంగా పరిశీలించి రుచి చూశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాభి , నాగార్జున , బుజ్జి , నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి , 2 టౌన్ సిఐ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com